[6th November 1952

execution of the Krishna-Pennar Project, which includes a Kanupur Canal larger in size than the one investigated in 1947 and capable of supplying the lands better."

Sri T. Nagi Reddi :—"కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు స్కీముయొక్క అసలు ఎస్టిమేట్లు తయారైనా, ప్లానులు తయారైనా కూడా వాటిని ఆచరణలో పెట్టకుండా నిలిపి ఉన్నట్లు తెలుస్తున్నది. అటువంటప్పుడు యీ కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు స్కీము వెనుకకు త్రోసివేయడం మంచిదికదా ?"

The Hon. Sri N. Ranga Reddi :—"ఏమో మీరు చెప్పేది నాకు సరిగా అర్థం కాలేదు."

Sri T. Nagi Reddi :—"నేను చెప్పేది మీకు అర్థంకాకపోతే, మరొకసారి నెమ్మదిగా చెప్పలాను. తెలుగులోనే అర్థం అయ్యేటట్లు చెప్పుతాను. అదేమిటంటే, ఈ కృష్ణా-పెన్నారు స్కీము ఆచరణ సాధ్యంకాదని కోస్లా కమిటీవారు చెప్పడంవల్ల, యీ స్కీము పేరుతో మిగతా చిన్న స్కీములు నిలిపివేస్తున్నందువల్ల కృష్ణా-పెన్నారును త్రోసివేయడం మంచిదికదా ?"

The Hon. Sri N. Ranga Reddi :—"కృష్ణా-పెన్నారు స్కీము ఆచరణ సాధ్యంకాదని కోస్లా కమిటీవారు చెప్పిన సంగతి నాకు తెలియదు. పెద్ద స్కీములవల్ల పారించే భూములే చిన్న స్కీములు పారించితే వాటిని ప్రస్తుతము అమలులో పెట్టము."

Sri T. Nagi Reddi :—"ఈ ఎత్తివేసినవాటిలో కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు అసలు ఎత్తివేయబడినట్లేనా ? మాకుకూడా బాధ కనిపిస్తూన్న దీన్ని ఎత్తివేయడం మంచిదని మీరు భావిస్తూన్నారా ?"

The Hon. Sri N. Ranga Reddi :—"కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు ఎత్తివేసినట్లు నాకు తెలియదు."

Sri T. Nagi Reddi :—"ఇటీవల కోస్లా కమిటీ నివేదిక తర్వాతకూడా కృష్ణా-పెన్నారు ప్రాజెక్టును మరల ఒప్పుకుంటారా ?"

The Hon. Sri N. Ranga Reddi :—"ఇదివరకు చెప్పిన జవాబులను బట్టి యీ ప్రశ్నకు జవాబు అనవసరము. నా స్వంత అభిప్రాయము అనవసరము."

Sri T. Nagi Reddi :—"మినిస్టరుగారు సమాధానం యివ్వలేదు. కోస్లా కమిటీ రిపోర్టు ఏమిటో మీకు తెలుసునా అని అడిగితే, నాకు తెలియదు అని మంత్రిగారు చెప్పుతున్నారు. కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు వస్తుందని మంత్రిగారికి యింకను నమ్మకము ఉన్నదా ?"

The Hon. Sri N. Ranga Reddi :—"మంత్రిగా ఉన్నను నా నమ్మకము అనవసరము. ప్రభుత్వము నమ్మకము అవసరం కావచ్చు."

Rent reduction in under-tenure estates.

* 88 *Q.*—Sri K. Govinda Rao : Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(*a*) whether it is a fact that the Revenue Board has instructed that rent reduction need not be applied to the under-tenure estates and darimila (subsequent) inams in Vizianagram Estate (Visakhapatnam district); and

(*b*) if so, for what reasons?

6th November 1952]

THE HON. SRI M. A. MANICKAVELU NAICKER :—" (a) No such instruction has been issued by the Board of Revenue or by any other authority.

" (b) Does not arise."

SRI K. GOVINDA RAO :—" ఎస్టేట్లలో భాగములైన ఈ దరిమిలా యినాముల విషయంలో ఎస్టేట్లు రద్దుచట్టంలో స్పష్టంగా నిర్వచించబడని కారణంచేత శిస్తు తగ్గింపు సక్రమంగా అమలు జరగటం లేదనీ, కొన్నిచోట్ల శిస్తులు యినాందార్ల చేతను, మరికొన్నిచోట్ల ప్రభుత్వంచేతను వసూలుచేయబడుతున్న విషయం మీకు తెలుసునా? ఇప్పటికైనా ఈ అనిశ్చితపరిస్థితిని తొలగించగలరా?"

THE HON. SRI M. A. MANICKAVELU NAICKER :—" If the hon. Member puts the matter in writing I will examine it."

SRI K. GOVINDA RAO :—" రెవెన్యూ బోర్డు 1950-51 లో ఈ దరిమిలా యినాముల విషయంలో కట్టా రైతులకు గాకుండా యినాందార్లకే యివ్వాలని ఆర్డరు జారీచేసి ఒక సంవత్సరం పాటు ఈ ఆర్డరును అమలులో వుంచి ఈ లోగా యినాందార్లు తమ భూములలో ఎక్కువ భాగం అమ్ముకొనే అవకాశం యిచ్చారన్న విషయం మీకు తెలుసా? అలా ఎందుకు యివ్వాల్సివచ్చింది?"

Report of the Special Officer on the improvement of Minor Ports.

* 89 Q.—SRI K. KRISHNA RAO : Will the Hon. the Minister for Public Works be pleased to state the nature of action taken on the report of the Special Officer for the investigation of Minor Ports, appointed by the Ministry of Transport, Government of India, in so far as it affects

(a) Masulipatnam,

(b) Kakinada, and

(c) Bheemunipatnam?

THE HON. SRI N. RANGA REDDI :—" The question of carrying out improvements to the ports is under the consideration of this Government and the Government of India."

SRI PILLALAMARRI VENKATESWARLU :—" ఈ రిపోర్టు యివ్వటానికి ప్రభుత్వము ఆలోచించుతున్నదా, లేదా అని అడుగుతున్నాను."

THE HON. SRI N. RANGA REDDI :—" ఈ రిపోర్టును బహిరంగపరచ కూడదని ప్లానింగు కమిటీవారు మద్రాసు ప్రభుత్వమునకు తెలియచేసినారు."

Fixation of minimum prices for tobacco.

* 90 Q.—SRI K. VENKAIAH : Will the Hon. the Minister for Agriculture be pleased to state the steps taken by the Government for the fixation and enforcement of minimum prices for tobacco in the Guntur district?

THE HON. DR. R. NAGAN GOUDA :—" The Government examined the question even as far back as 1941 but the matter was dropped. It was re-examined in 1947. They then considered that internal adjustment between growers and traders would offer a more satisfactory solution than imposition of